విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 25, సెప్టెంబరు -2024 4 పేజీలు



ఎమ్మెల్యే చొరవతో త్వరలో దామవరం ఎయిర్ పోర్టు

విశాలాంధ్ర - దగదర్తి : స్థానిక ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చొరవతో త్వరలో దామవరం ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుందని ఉలవపాళ్ళ టీడీపీ నేతలు తెలిపారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో మండలంలోని ఉలవపాళ్ళ గ్రామంలో మంగళవారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తూ, కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ తరలిపోయిన ఎయిర్ పోర్టును ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తిరిగి సాధించారన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణ భూ సేకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 96 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా జరిగిందన్నారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 100 రోజుల పాలనలో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, వేమిశెట్టి వెంకన్న బాబు, చల్లా రాంబాబు, శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ పాలనలో పంచాయితీ, ప్రభుత్వ వ్యవస్థలు నిర్వీర్యం

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైసిపి పాలనలో పంచాయతీ వ్యవస్థతోపాటు ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మరలా చంద్రబాబు పాలనలో పంచాయతీ వ్యవస్థతోపాటు అన్ని వ్యవస్థలు పూర్వ వైభవం సంతరించుకున్నాయన్నారు. చంద్రబాబు 100 రోజుల పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుం దన్నారు. మంగళవారం జలదంకి మండలంలోని రామవరప్పాడు గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు. సాగు తాగునీటికి ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి.మధుమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వంటేరు జయచంద్ర రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖరి, తాసిల్దార్ హేమంత్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు రామిరెడ్డి, శైలజ, సర్పంచ్ ఉన్నం సరస్వతి, బిజెపి నాయకులు శ్రీనాథ్ రెడ్డి, జనసేన నాయకులు రామ చైతన్య, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏగూరి రఘు, ఉప్పుటూరి సుధీర్, కంచర్ల వినోద్, జాజల శివరామయ్య, కంచర్ల రామ చంద్రయ్య, మునగాల తిరుమలరెడ్డి, కొల్లా రాధాకృష్ణ, గంట అశోక్, కాసు చెంచు నాయుడు, దగ్గు మాటి మాల్యాద్రి రెడ్డి, పచ్చ పెంచలనాయుడు, గద్దె బ్రహ్మయ్య,పార్టీల కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ వందరోజుల పాలన..సుపరిపాలన

కలవళ్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి ఉద్ఘాటన

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : టీడీపీ, జనసేన, బీజేపి కూటమి వందరోజు పాలన ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల్లో అమలు చేసిన పథకాలను నాగేశ్వరరావు వివరిస్తూ కరపత్రాలు పంచారు, గోడలకు స్టిక్కర్లు అతికించారు. సచివాలయం దగ్గర మొక్కలు నాటారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమానికి తరలివచ్చారు.అనంతరం ప్రజావేదికపై ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 చొప్పున పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం ఒకేసారి వెయ్యి పెంచిందని చెప్పారు. అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం, 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణ పరిమితిని 10 లక్షలకు పెంచడం లాంటి ఎన్నో కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు ఇష్టం వచ్చినట్టుగా తీసేశారని, టిడిపి నేతల బిల్లులు నిలిపివేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్షపూరిత చర్యలు లేకుండా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. అక్టోబర్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. త్వరలో 15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల పనులు మొదలు కాబోతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. జగనన్న కాలనీలు వైసీపీ నేతల జేబులు నింపడానికి తప్ప పేదలకు పనికి రాలేదని ఎమ్మెల్యే విమర్శించారు. మట్టి తోలకం, లెవెలింగ్ పేరుతో కోట్ల రూపాయలు

దోచుకున్నారని అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా, కార్యక్రమం పోస్టర్‌ను ప్రజావేదికపై ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వ్యవసాయం లాభసాటిగా మార్చుకునే విధంగా, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ, ఆధునిక పరికరాలపై అవగాహన పెంచుకోవాలని నాగేశ్వరరావు కోరారు. రైతులందరూ ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని, అర్జీలు పెండింగ్‌లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో శేషుబాబు, ఎమ్మార్వో ఎస్.కె అబ్దుల్ హమీద్, వ్యవసాయ శాఖ ఏడిఏ పి.అనసూర్య, ఏవో హేమంత్ భరత్ కుమార్, విద్యుత్ శాఖ టి.మధుబాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శిరీష, మండల ఏపీఓ ఉమామహేశ్వరరావు, పశువైద్యాధికారి పి.వంశీ, హౌసింగ్ ఏఈ జె.వెంకట శ్రీనాథ్, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, గ్రామపార్టీ అధ్యక్షుడు స్వర్ణ చిన నాంచారయ్య, ఉపసర్పంచ్ జడ అనిల్, టిడిపి నేతలు మోదేపల్లి లక్ష్మీనారాయణ, మోదేపల్లి నారాయణ, మోదేపల్లి వెంకట నరసింహం, మన్నం అయ్యపనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం, మండల ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే మంగళవారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య భక్తులకు పెద్ద పీట వేసేలా అధికారులు,ఉత్సవ కమిటీ పని చేయాలని సూచించారు. వచ్చే నెల 3 నుంచి 12 వరకు జరగనున్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సావాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారులు,ఉత్సవ పర్యవేక్షక కమిటీసభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అందరూ కూడా తమ హోదాలను దేవస్థానం బయటే వదిలివేసి సామాన్య భక్తుడిలా అమ్మవారిసేవలో పాల్గొనాలని సూచించారు. తానుకూడా ఎమ్మెల్యేఅనేహోదాని వదిలి పెట్టి అమ్మవారి గుడిలోకి వస్తానని చెప్పారు. సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, దాతలు వచ్చినప్పుడు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలకాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అందరినికలుపుకొని నవరాత్రి ఉత్సవాలుఘనంగానిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఉత్సవాల పర్యవేక్షణకు18మందితోఉత్సవ కమిటీని వేశామన్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా అలహరి విజయ్కుమార్ను నియమించి నట్లు ఎమ్మెల్యే చెప్పారు. నెల్లూరు చరిత్రలోఎన్నడూ లేని విధంగా విజయదశమి ముందురోజు అనగా అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 6గంటలకు అమ్మవారి ఆలయంవద్ద 60 అడుగుల రావణాసురుని కటౌట్ ఏర్పాటుచేసి సామూహికంగా రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా

2

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

డిఎం. హెచ్‌ఓ డా.ఎం. పెంచలయ్య పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో క్యాన్సర్ అవగాహన ర్యాలీని డిఎం. హెచ్‌ఓ డా.ఎం. పెంచలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత నివారణకు మందులు వాడడంకన్నా వ్యాధి రాకుండా ముందుగానే జాగ్రత్త పడటం ఎంతోమేలన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో మంగళవారం,గాంధీబొమ్మ నుండిటౌన్ హాల్ వరకు జరిగిన క్యాన్సర్ పైఅవగాహన ర్యాలీని డిఎంహెచ్‌ఓ ప్రారంభించారు. నేడు అత్యంత ప్రమాదకర వ్యాధులలో ఒకటైన క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించుటకు పీ.హెచ్.పీలు కృషి అభినందనీయమన్నారు, రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని ఆయన సూచించారు. పది రకాల క్యాన్సర్లు మానవులలో మరణానికి కారణమవు తున్నాయన్నారు. ప్రధానంగా పిత్తాశయం, లివరు, లంగ్,మెదడు, నరాలు, ఎముకలు,జీర్ణాశయం, గర్భాశయ క్యాన్సర్లు చికిత్సకులొంగక మరణాలకు దారితీస్తున్నాయన్నారు. వీటన్నిటికీ కారణం శృతి తప్పిన జీవనశైలి, శ్రమలేని జీవితాలు, కలుషిత ఆహారం, నీరు, క్యాన్సర్లకు కారణం అవుతున్నాయన్నారు. నారాయణ డెంటల్ కాలేజీ హెచ్‌ఓడి డాక్టర్ నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ ప్రమాదకరమైన అలవాట్లు ధూమపానం, మద్యపానం నుండి దూరంగా ఉండాలని, వాతావరణ, వాయు, కాలుష్యం

2

చెరువుల్లో గ్రావెల్ తవ్వేస్తున్నారు

విశాలాంధ్ర-కావలి : కావలి ఇలాకాలో అది ఇది అనే తేడా లేకుండా అన్ని చెరువుల్లోనూ అడ్డగోలుగా తవ్వి కాసులు పంటపండించుకుంటున్నారు.కొత్తపల్లిలో మాత్రమే కొద్దిపాటి లైసెన్సులు తీసుకుని అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. ఇక్కడ ఇటుకల తయారీ నిమిత్తం బట్టీలక అనుకూలంగా నీరున్న తడి మట్టిని సైతం తరలిస్తున్నారు. అనుమతులు నిమిత్తం రూ.30 వేలు చెల్లించి పది రోజులకు గాను నెలల తరబడి తవ్వి తరలిస్తున్నారు. 200 క్యూబిక్ మీటర్ల అనుమతికి ఆగాదాల్లో ఏర్పడిపోతున్నాయి. తూముల వద్ద కూడా తవ్వేస్తున్నారు. రాత్రివేళ తవ్వరాదని నిబంధన ఎక్కడ అమలులో లేదు. మద్దూరుపాడు వద్ద ఎర్రమట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారు. రుద్రకోట వద్ద గ్రావెల్ సైతం అంతు ధరి లేకుండా తరలించకపోతున్నారు. ముసునూరు వద్ద రేయింబవళ్లు తరలిస్తున్నారు. ముసునూరు చెరువు కట్టపై కర్ర తుమ్మను సైతం అడ్డగోలుగా నరికేసి సొమ్ము చేసుకుంటున్నారు. అలిగుంటపాలెం చెరువు వద్ద కూడా ఇదే దుస్థితి నెలకొంది. అక్కడ రూపొందించిన తాజా లేఔట్‌కు అలిగుంటపాలెం చెరువు మట్టిని భారీగా తరలిస్తున్నారు. నాడు నేడు పనులకు మద్దూరుపాడు నుంచి మట్టి తరలిస్తున్నారు. కావలి పెద్ద చెరువు నుంచి అయితే ట్రాక్టర్లు కాదు ఏకంగా టిప్పర్ల నుంచి పైనే తరలిస్తున్నారు. మట్టి తరలించే వాహనదారులకు ఎలాంటి డ్రైవింగ్ లైసెన్సులు లేవు విపరీతమైన దూకుడు వేగంతో వెళుతున్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)
నలుమూల నుంచిప్రజలందరూఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. నవరాత్రి ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పలువులు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. భక్తులు, దాతలు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ సహాయ సహకారాలతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యుల పేర్లను ఎమ్మెల్యే ప్రకటించిసత్కరించారు.తదుపరిఅమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసమావేశంలోనెల్లూరునగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, ఆర్డిఓమలోలనగర డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో జనార్దన్ రెడ్డి,ఎస్ఈ సంపత్ కుమార్,ఉత్సవకమిటీ చైర్మన్ అలహరి విజయ్ కుమార్, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, పలువురు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
పట్లజాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, భారతదేశంలో అతి పెద్ద క్యాన్సర్ కారకం మధ్య వయస్కులమరణానికి కారణం పొగాకువినియోగమని,పొగాకునుఏ విధంగా తీసుకున్న ప్రమాదకరమే అని.అది నోటి క్యాన్సర్‌కు కారణమవుతుందన్నారు. జిల్లా యూత్ కోఆర్డినేటర్ డా. ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శారీరక వ్యాయామం చేయడం, దుర అలవాట్లకు దూరంగా ఉండడం, మంచి పోషక ఆహారం తీసుకోవడం, పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ఆరోగ్యానికి ప్రాథమిక సూత్రాలని అన్నారు. ర్యాలీలో 'ప్లాస్టిక్ వాడకం మానేద్దాం-క్యాన్సర్ భూతాన్ని తరిమేద్దాం', 'కాలుష్య నివారణే-క్యాన్సర్ నివారణ', 'మద్యం తాగొద్దు-క్యాన్సర్ బారిన పడవద్దు',అనే నినాదాలతో సాగినది. ఈ కార్యక్రమంలో సుస్మిత, దిలీప్, నర్సింగ్ కాలేజీస్, నారాయణ డెంటల్ స్టూడెంట్స్, అనుముల జయప్రకాష్,షేక్ రసూల్, మహబూబ్బాషా, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణు గోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఆటల పోటీలో శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా లాంగ్ జంప్ ఎల్ రాణి ఫస్ట్ ప్లేస్, ఎస్.కె జుబేరియా డిస్కో లో ఫస్ట్ సాధించగా, రన్నింగ్ విభాగంలో ఎస్ పూజిత 800 మీ పరుగులు పందెంలో సెకండ్ ప్లేస్, వై రచన మూడు కిలోమీటర్ల సెకండ్ ప్లేస్, కే వివేక్ 1500 మీటర్లలో సెకండ్ ప్లేస్, ఎన్ కార్తీక్ మూడు కిలోమీటర్ల పరుగులు పందెంలో సెకండ్ ప్లేస్, ఎస్ పూజిత 400 పరుగులు పందెంలో థర్డ్ ప్లేస్, ఏ అనిత 100 మీటర్ల పరుగు పందెంలో థర్డ్ ప్లేస్, సాయిరాం 15 పరుగుల పందెంలో థర్డ్ ప్లేస్ వచ్చినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాంతినికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వరద బాధితులకు మత్స్యకారుల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ముత్తుకూరు : విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు ముంపున గురైన బాధితులను ఆదుకునేందుకు నెల్లూరు పార్లమెంటు పరిధిలోని మత్స్యకార గ్రామాలన్నీ కలిసి 15 లక్షల రూపాయల చెక్కును మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఇవ్వడం జరిగిందని మత్స్యకారుల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఫోన్లో మాట్లాడుతూ వరదల వల్ల అనేకమంది నిరాశ్రయులు అయినారని, రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో స్పందించి వారిని అన్ని విధాల ఆదుకోవడం జరిగిందని వారు తెలిపారు. అందులో భాగంగానే తమ మత్స్యకారులు అందరం కలిసి తమ వంతు సహాయం కూడా చేయాలన్న ఆలోచనతో అన్ని గ్రామాల పెద్దలతో మాట్లాడి ఆయా గ్రామాల నుండి ఇచ్చినటువంటి కొద్ది కొద్ది మొత్తాలను కలిపి మొత్తంగా 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వారు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు పోలిశెట్టి, శేషయ్య, మునిరత్నం, అక్కయ్యకి ఏడుకొండలు పాల్గొన్నారు.

గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు నియామకం

విశాలాంధ్ర-ముత్తుకూరు: నేడు మండలంలో జరిగే 20 పంచాయతీల గ్రామ సభలకు 20 మంది ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రత్యక్ష తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఏ ఏ పంచాయతీకి ఏ అధికారి ప్రత్యేక అధికారిగా ఉంటారో అన్న విషయాన్ని ఆమె తెలియజేశారు.

వరద ముంపు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో విజయవాడ ముంపు ప్రాంతాల్లో ఒకటైన జక్కంపూడి పరిధిలోని వైయస్సార్ కాలనీ లో ఉన్నటువంటి ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు చదువుతున్న దాదాపు 400 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్, ఐదు వస్తువులతో కూడిన స్టేషనరీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ విజయవాడ వరద వలన ముంపునకు గురైన ప్రాంతాలలో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయన తెలిపారు.ఈ ప్రాంతపు విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి బ్యాగు,నోట్ పుస్తకాలు, పాఠ్యాంశ పుస్తకాలు, అన్నీ కూడా వరద ఉధృతికి కొట్టుకొని పోవడం జరిగిందని, చాలావరకు తడిసిపోయి పనికిరాకుండా పోవడం జరిగిందని ఆయన తెలిపారు. వరదలు ఏర్పడి నేటికీ 20 రోజులు దాటుతున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆ చిన్నారి విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులందరికీ కూడా మరల పాఠ్యాంశ పుస్తకాలు, బ్యాగు కిట్లను ఉచితంగా పంచమని ఏఐఎస్ఎఫ్ గా మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరంలో వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు సేవా దృక్పథంతో విజయవాడలో వచ్చిన వరద సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చేసిన సేవలను చూసి విశాల హృదయంతో వారంతా కూడా వేల నోటు పుస్తకాలను, వందల ప్యాడ్లను, స్టేషనరీని విరాళాలుగా అందించారు. వీటన్నిటిని సేకరించి విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు నేరుగా చేర్చడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ కేవలం సమరశీల పోరాటలోనే కాదు సామాజిక సేవలో కూడా ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర, విజయవాడ నగర నాయకత్వం పాల్గొన్నారు.

అధ్వానంగా కందుకూరు ఆర్టీసీ మరుగుదొడ్లు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఆర్టీసీ డిపోలో ఉన్న మరుగుదొడ్లు తీవ్ర అపరిశుభ్రంగా ఉండడంతో పాటు వాటికి తలుపులు కూడా లేకపోవడంతో మరుగుదొడ్లు వినియోగించుకునే ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. కనీసం మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరుగుదొడ్లను శుభ్రం చేయించడంతో పాటుగా వాటికి సరి అయిన తలుపులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నూతనంగా ఆటో యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జిల్లా సిఐటియు గౌరవ అధ్యక్షులు కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు కష్టనష్టాలపై చర్చించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ కే ఫయాజ్ ఎస్ కె అప్సర్ కోశాధికారిగా గడ్డం వినోద్‌ను ఆటో కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య మండల కమిటీ సభ్యులు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కటువపల్లిలో పోషకాహార మహోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: మహిళా శిశు సంక్షేమ శాఖ వెంకటాచలం ప్రాజెక్టు పరిధిలోని మనుబోలు మండలం కటువపల్లిలో గ్రామంలో మంగళవారం మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో పోషకార మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి సూచనల మేరకు నెల రోజులు పాటు మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు: రమణ ,కల్పన ,వై. రమణ ,ఆషా సుగుణమ్మ ,సంధ్య గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట, మంచాలపల్లిలో పోలం పిలుస్తుంది ప్రారంభం

విశాలాంధ్ర - అనంతసాగరం :లింగంగుంట, మంచాలపల్లిలో వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభమైంది. లింగంగుంటలో సర్పంచ్ మెట్టుకూరు అమ్మనమ్మ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వరి పైరును పరిశీలించి పైరు చివర దశలో కాండం కుళ్ళు అక్కడక్కడ కనిపిస్తుందన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ అమ్మనమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మెటుకూరు సుబ్బారెడ్డి, సాగరం ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, ఉద్యానవన శాఖ అధికారి రాజశేఖర్, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ మణింద్ర పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరించారు.

టిడిపి వందరోజుల అభివృద్ధి భేష్

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటయి వంద రోజులైనా సందర్భంగా ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని తాళ్లపూడి టిడిపిపార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్లపూడి పంచాయతీ పరిధిలోని కప్పల దొరువు, తాళ్లపూడి గ్రామాలలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన కరపత్రం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేసింది నేడు ఎంతో శ్రమించాల్సి వస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన మాట మేరకు ఒకటవ తేదీన 4000 పింఛన్, ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు వేయడం వంటి సంక్షేమ పథకాలను చేపతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో మంచినీటి సరఫరా ప్రారంభం

విశాలాంధ్ర -అనంతసాగరం : నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ ధనుంజయరెడ్డి దాతృత్వంతో తెలుగుదేశం నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి సహకారంతో ఎన్టీఆర్ సుజల స్రవంతిలో భాగంగా అనంత సాగరం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో త్రాగునీటి సరఫరా అందించేందుకు బుధవారం ట్యాంకును ఏర్పాటు చేశారు.నీటి పంపిణీ సరఫరాకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఎస్టీ కాలనీలో సమస్యల గురించి ప్రజలు మెటుకూరు కృష్ణారెడ్డికి తెలియజేయగా ఆయన స్పందించి గిరిజన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో మధుసూదన్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాపూరు సుజాతమ్మ, తెలుగుదేశం నాయకులు ఖాసీం భాష,మనోజ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై రూరల్ పోలీస్ దాడులు

విశాలాంధ్ర-కావలి : కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ జి. రాజేశ్వర రావు ఉత్తర్వులు మేరకు కావలి రూరల్ ఎస్సై ఎం. బాజీ బాబు .ఎస్సై బాలకృష్ణ, వారి సిబ్బందితో కలిసి కావలి మండలం, రుద్రకోట గ్రామం లోని వడ్డిపాలెంనందు 5 మంది పేకాట ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 4300/-లు రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియపరచ వలసినదిగా కోరుచున్నాను సీఐ జి.రాజే శ్వరరావు, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా రెవెన్యూ అధికారుల బదిలీలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల రెవేన్యూకార్యాలయంలో తాహిసిల్దార్, డిప్యూటీ తాహసిల్దార్,రీసర్వే డిప్యూటీ తాహసిల్దార్,సివిల్ సప్లయిస్స్ గోడౌన్ డిటి,ఆర్ఐ,లను బదిలీలు పోస్టింగ్‌లు నిర్వహించారు. రాపూరు మండల నూతన తహశీల్దార్ తిరుపతి కలెక్టరేట్‌లో తాహిసిల్దార్‌గా పనిచేస్తున్న పి.ఎల్. లక్ష్మీ నరసింహంను నియమిస్తూ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు. ప్రస్తుతం ఇక్కడ తహశిల్దార్గా పనిచేస్తున్న శ్యామ సుందర్ రాజును కలువాయి రాపూరు మండల డిప్యూటీ తహ శిల్దార్‌గా చెజర్లలో పనిచెస్తున్న వై. అశోక్ కుమార్‌ను నియమించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సునీల్‌ను బుచ్చికి బదిలీ చేసారు. రీసర్వే డిప్యూటీ తహశిల్దార్‌గా కొడవలూరులో పనిచేస్తున్న డి.కవితను రాపూరు నియమించగా ఇక్కడ రీ సర్వే డిటిగా వున్న యం. సురేఖను పొదలకూరు రీ సర్వే డిటిగా బదిలీ చేశారు. రాపూరు రెవెన్యూ కార్యల యం జూనియర్ సహాయకుడిగా నెల్లూరు కలెక్టర్లో పనిచేస్తున్న అరు ణ్ తేజను నియమించారు. రాపూరులో మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ గా వున్న యం. సతీష్ కుమార్‌ని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కి బదిలీ చేయగా ఆయన స్థానంలో ఆర్ఐగా ఎవ్వరినీ నియమించలేదు. రాపూరులో సివిల్ సప్లయిస్ గోడౌన్ డిటిగా వున్న డి. శాంతి స్వరూప్‌ని ఆత్మకూరు డిప్యూటీ తహశిల్దార్‌గా బదిలీ చేశారు.

ఆధునిక వైద్యంలో పీహెచ్‌పీలు పోటీపడి విధులు -చౌకచల్లభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆధునిక వైద్యంలో పీహెచ్ పీలు పోటీపడి విధులు నిర్వహిస్తున్నారని నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎంచౌకచర్ల భాస్కర్ రెడ్డిఅన్నారు. మంగళ వారం, టౌన్హాల్లో జరిగిన గుండె, మానసిక, చెవి.ముక్కు.గొంతుసమస్యలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో కూడా పిఎంపి సేవలు ఎంతో ప్రశంస నీయమన్నారు.అనారోగ్య సమస్యతో బాధపడుతున్నపేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యము, వైద్యసలహాలు అందిస్తున్న పిఎంపి సభ్యులను ఆయన అభినందించారు. ప్రముఖసైకాలజిస్ట్ డా:సుజిత మాట్లాడుతూపేదలకు అందుబాటులో అతితక్కువఫీజులతో ఎల్లవేళలా పిఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ప్రముఖ హార్ట్ స్పెషలిస్ట్ డి.నాగ భూషణ్ మాట్లాడుతూ స్థానికంగాఉండేగ్రామీణవైద్యులుసత్వర వైద్యం అందిస్తూ అత్యున్నతమైన వైద్యానికి ప్రభుత్వ ఆసుపత్రికి, అన్ని వసతులుఉన్న ఇతర ఆసుపత్రులకు పిఎంపీలు రోగులను పంపిస్తున్నారని ఆయనఅన్నారు. ప్రముఖ ఇఎన్టీ వైద్యులు డా.టి.సుమన్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ చెవి ముక్కు గొంతు సమస్యలపై అత్యాధునిక వైద్యం అందిస్తానన్నారు. అనంతరం పి.ఎం.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణు గోపాల్ అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, డిస్టిక్ యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ మహేంద్రరెడ్డి, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాలమాలిని, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నెల్లూరు సిటీ సభ్యులు పాల్గొన్నారు.

మనుబోలులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు రైతు భరోసా కేంద్రంలో పొలంబడి కార్యక్రమం మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎవో జహీర్ భాష మాట్లాడుతూ నేటి నుండి పొలంబడి కార్యక్రమం వారానికి రెండు రోజులు గ్రామాల్లో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి, మండల నాయకుల సహాయ సహకారాలతో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రత్యేక శిక్షణ జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా అత్యాధునిక సంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడి ఏ విధంగా సాధించాలో రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ రబీ సీజన్లో కూడా ఈ పొలంబడి కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎఈఓ కళారాణి, టిడిపి నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా గోడౌన్‌ను తనిఖీచేసిన పోలీసులు

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని బాణాసంచా గోడములు స్థానిక ఎస్సైలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఏ శీనయ్య మంగళవారం తనిఖీ చేశారు రానున్న దీపావళి పండుగ దృశ్య నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ శ్రీకాంత్ ఆదేశాల మేరకు డిఎస్పి పి శ్రీధర్ సూచనల మేరకు తనిఖీలు నిర్వహించారు అనంతరం రికార్డులను లైసెన్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ - గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఉదయగిరి మండల మండలంలో అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయాలు నిల్వలు ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికారంగా బాణసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు చేపట్టే వారిని ముందుగా గుర్తించి, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేస్తామన్నారు అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు చేయాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రంలో గురజాడ అప్పారావు 162వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండలంలోని ఆరోగ్య కేంద్రంలో గురుజాడ అప్పారావు 162 జయంతి వేడుకలను ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. డాక్టర్ గోపీనాథ్ గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ గురుజాడ అప్పారావు జయంతి గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాశింబి, కొండారెడ్డి,జగన్మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైవే అధికారులు బ్రిడ్జిని నిర్మించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కందుకూరు నుండి గుడ్లూరు వెళ్లే రహదారిలో కొండ ముసుసు పాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరు మాలకొండయ్య అన్నారు. మంగళవారం కందుకూరు సిపిఐ సమితి ఆధ్వర్యంలో కొండముడుసుపాలెం నేషనల్ హైవే వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ కందుకూరు నుండి కావలికి వెళ్లే రహదారిలో అనేక గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాలకు సంబంధించిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక చిన్న పనిపై ఆ రహదారిలోనే కందుకూరికి వస్తుంటారని వారితో పాటు ఆర్టీసీ బస్సులు తదితర వాహనాలు తిరుగుతుంటాయని అటువంటి సందర్భంలో అక్కడ ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే లో భాగంగా కొండముడుసు పాలెం సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపడితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు. వాహనాలతో పాటు అక్కడ రైతులకు సంబంధించిన పొలాలు ఉన్నాయని, రైతులు కూడా వారి పొలాలకు ఎప్పుడు వెళ్తుంటారని, వెళ్లే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేయడం లేదని సంబంధిత అధికారులు కేంద్రానికి పంపించడం జరిగిందని దానిని కేంద్రం పునరాలోచించాలన్నారు.బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతేఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సిపిఐ నాయకులు గౌడ పేరు రాము, యువజన నాయకులు హరిబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

సిద్దవరంలో పొలం పిలుస్తుంది.. ఏఓ సోమ సుందర్

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని సిద్ద వరం గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమాని మండల వ్యవసాయ అధికారి సోమ సుందర్ అద్వార్యాన సర్పంచ్ పెంచలయ్య రైతులతో కార్యక్రమ జరిగింది. మండలంలో వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చే వ్యవ సాయ విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి సోమసుందరం తెలియజె సారు .మొదటిగా మంగళవారం సిద్ద వరం గ్రామంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ద వరం సర్పంచ్ పెంచలయ్య,మాజీ సర్పం చ్ కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి,మండల టిడిపి నాయకులు మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిపి పెంచలయ్య,స్థానిక నాయకులు,రైతులు పాల్గొన్నారు.

పెద్దవరం పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ వితరణ

విశాలాంధ్ర-కావలి : విశాఖ పట్నంకు చెందిన వ్యాపారవేత్త ఇరువూరి మాల్యాద్రి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పెద్దవరం పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ను వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ను అందించటం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహేంద్ర , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రావు, సహోపాధ్యాయులు ఏడుకొండలు, గ్రామ పెద్దలు సుబ్బారావు, బుల్లయ్య, వెంకటసుబ్బయ్య, చాగంటి వెంకటే శ్వర్లు, సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత ఇరువూరి మాల్యాద్రిని ఎంఈఓలు శాలువాతో సత్కరించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనసన్మానం

విశాలాంధ్ర-కావలి : కావలి పుర పాలక సంఘ ఉన్నత పాఠశాల పాత ఊరులో గణిత ఉపాధ్యాయులుగా, ఎన్సిసి ఆఫీసర్‌గా పని చేస్తున్న షేక్ మస్తాన్ వలి సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రధానోపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్ వలిని సన్మానించారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వెంకట రమణమ్మ, కమిటీ సభ్యులు శ్యాంబాబు, ఉపాధ్యాయులు మధుసూదన్, దయాలత, కృష్ణవేణి, రోశయ్య, శిరీష, సుజాత, సరళ కుమారి, ప్రసూన, సునందిని,రాజేశ్వరి,మనోహర్, రమేష్, లక్ష్మీ ప్రసూన, సుజాత, ఎన్సిసి సహాయకులు తోకల వెంకటేశ్వర్లు, ఓల్డ్ స్టూడెంట్ మహేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజిలో స్వచ్ఛతహి ప్లాస్టిక్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-రాపూరు:సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో స్వచ్ఛతహిప్లాస్టి క్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. సివికే కాలేజీ చుట్టుపక్కల ప్రాంగణంలో ప్లాస్టిక్ పేపర్లను శుభ్రపరిచారు. ప్లాస్టిక్ భూమిలో కరగాలంటే సుమారు 500 సంవత్సరాలు పడుతుందని ఇది చాలా హానికర పదార్థం. ఈ కార్యక్రమంలో రాపూరు యూత్ క్లబ్ అధ్యక్షులు నరికే శివకుమార్ కార్యవర్గక సభ్యులు శ్రీనివాసులు సివికే ప్రిన్సి పల్ వెంకట్ నాయక్, ఎన్ఎస్ఎస్ సాయి కిరణ్, కళాశాల సిబ్బంది వినాయక కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంక్ నిధులతో పెద్ద చెరువు కలుజు కాలువ పనులు- ఇరిగేషన్ ఏఈ

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు పెద్ద చెరువు కట్ట పటిష్టత పెంచాలని ప్రపంచ బ్యాంక్ నిధులతో చెపట్టిన కలుజు కాలువ పునరుద్దరణ పనులు, ఒకటివ తూము,రెండవ తూములో పక్కాగా కాంక్రేట్ గోడలు చెపట్టి పూర్తి చేయడం, రెండవ, నాల్గవ కాలువలో పైన పైప్ లైన్ కల్వర్టు నిర్మించడం. నిర్మించడం వలన రైతులు తమ పంటకు ఎరు వులు ధాన్యం రవాణాకు మార్గం కల్పించినందుకు రాపూరు మేజర్ పంచాయతీలోని రాపూరు, రామిరెడ్డి పల్లి, నవాబు పేట,మద్దుల మడుగు రైతులు ఇరిగేషన్ అధికారు లకు సంతోషంగా అభినందనలు తెలియజేసారు.

సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా కావలిలో ఉద్యోగ బాధ్యతలు

విశాలాంధ్ర-కావలి: డీఎస్పీ శ్రీధర్ ని..కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల, నిర్వాహకుల ఆధ్వర్యంలో.. మర్యాద పూర్వకంగా కలుసుకొని దుస్సాలువాలు, పుష్పగుచ్ఛము లతో ఘనంగా సత్కరించి ..స్వచ్ఛేంద సంస్థల సభ్యులను పరిచయంచేశారు అధ్యక్షులు షేక్.బాషా, వక్తలు మాట్లాడుతూ కావలిలో వివిధ స్వచ్ఛేంద సంస్థల నిర్వాహకులు వారిపరిధిలో ఎన్నో సామాజిక సేవకార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛేంద సంస్థల అధ్యక్షులు, షేక్. బాష,కావలి డివిజన్ పీఎంపి అసోసియేషన్,పీవీరమణయ్య,వాయిస్అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రసాద్‌రావు, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, విశ్రాంత ఉప తహసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, ఆపద్భాంధవ సేవాట్రస్ట్ దామా మధుసూదన్ రావు జాగో సేవా సంస్థ షేక్ జమీర్,టైం టు హెల్ప్ రమేష్, ఘంటశాల, రామచంద్రయ్య, లోకసత్త మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు పవన్ కళ్యాణ్ దీక్షకి సంఘీభావం

విశాలాంధ్ర-కావలి : తిరుమల తిరుపతి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మహా లడ్డు ప్రసాదం విషయంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 11 రోజులు దీక్ష చేపట్టిన సందర్భంగా వారికి సంఘీభావంగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు నెల్లూరు జిల్లా కావలిలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ పట్టణఅధ్యక్షులు పప్పాసాయి విటల్ ఆధ్వర్యంలో ముసునూరులోని ఆంజనేయ స్వామి సన్నిధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రెండో రోజు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు గడే నాగార్జున, 17వ వార్డు ఇన్చార్జి జిలాని, 22వ వార్డు ఇన్చార్జి షేక్ షమీ, 17వ వార్డు ఇంచార్జ్ రమణయ్య ,20 వార్డు ఇన్చార్జ్ ప్రవీణ్, 28వ వార్డు ఇంచార్జ్ సోమిశెట్టి భాస్కరరావు, 40 వార్డు ఇంచార్జ్ మధు, 12వ వార్డుకు సంబంధించిన కళ్యాణ్,సందీప్, లక్ష్మీనారాయణ,ఆనంద్ పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్‌టి వైద్య శిబిరం

విశాలాంధ్ర -మనుబోలు:బీసీ కాలనీలో మంగళవారం జనసేన ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్టి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొబ్బెపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం వినాయక ఉత్సవాల్లో మనుబోలు బీసీ కాలనీలో అపశృతి చోటుచేసుకుని సుమారు 30 మందికి పైగా గాయాలు పాలయ్యారని తెలిపారు. సదుపాయాలు ఏర్పాటు చేసిన జనసైనికులు ప్రసాద్, జాకీర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు ప్రసాద్ జాకీర్ వైద్యులు చంద్రశేఖర్ సర్వేపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాణి భవాని, కంటే సుధాకర్ పాల్గొన్నారు.

కాకాణికి ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ అభినందనలు

విశాలాంధ్ర - మనుబోలు : జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి కాకానిని నియమించడంతో కాగితాలపూరు ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్,వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్ అభినందన తెలిపారు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు,కందుకూరు నియోజకవర్గాన్ని కలిపి 11 నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి డా॥ కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించిన శుభ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని కలిసి బొకే అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మడమనూరులో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి ఆదేశాల మేరకు వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో మనుబోలు మండలం మడమనూరులో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలు ఐసిడిఎస్ మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకుంటున్న పౌష్టికాహార మహోత్సవాలు పిల్లల ఎదుగు దలకు ఎంతో దోహదం,ముఖ్యంగా బాల్యం అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభమవుతుందని పిల్లలకు చక్కని ప్రవర్తనతో కూడిన నడవడికను నేర్పించాలన్నారు. అదేవిధంగా పౌష్టికా హారంతో కూడిన ఆహారం అందిస్తూ వారి మానిసిక, శారీరిక ఎదుగుదలకు దోహద పడా లని చెప్పారు. ఎక్కువ పోషకాలు విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లితో పాటు బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అనంత కుమారి, స్నేహలత, వెంకటసుబ్బయ్య, అంగన్వాడీ కార్యకర్తలు: ఉమా, కాంతమ్మ, జ్యోతి, రాజేశ్వరి, మహిళా పోలీస్ చంద్రకళ, ఏఎన్ఎం శ్రీదేవి,ఆషాలు లక్ష్మి, కోటమ్మ, గర్భవతులు, బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మనలోని పంటపాలెం నాగిరెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఇందుకూరుపేట ఏడి రాజకుమార్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయకుమార్ నాయక్ లు మాట్లాడుతూ ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయం, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోత్స్నారాణి, టిడిపి మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రమణమ్మ, కరీమా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, జిప్సం సక్రమంగా అందేలా అధికారులు చేయాలని ఆయన కోరారు.

మెటుకూరు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - అనంతసాగరం : ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం పలు హామీలను అమలు చేసిందని ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ప్రజల ముంగిటకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామంలోని మంగళవారం స్థానిక టీడీపీ నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించినట్లు ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేయనున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.4000 ఇచ్చిందని చంద్రబాబు నాయుడు పాలనపై రైతుల్లో, ప్రజల్లో నమ్మకం ఏర్పడిందని ఆయన అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలను అందించి, స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మధుసూదన్ రావు, తహసిల్దార్ వీర వసంతరావు, ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సకల ప్రాణికోటి మనుగడకు, నాగరికతకు నదులు చిహ్నాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సకల ప్రాణికోటి మనుగడకు నాగరికతకు నదులు చిహ్నాలని ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు పేర్కొన్నారు. 10 ఆంధ్ర నావెల్ యూనిటీ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదన్గవే ఆదేశాల మేరకు కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠ శాల, బి.వి. నగర్, ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, వెంగళరావునగర్ సెకండ్ ఆఫీసర్ సి.వి నాగరాజుల ఆధ్వర్యంలో ప్రపంచ నదుల దినోత్స వాన్ని నెల్లూరు పెన్నా నది పరిసర ప్రాంతాలను, కవిబ్రహ్మ తిక్కన పార్కును కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళరావు నగర్ ఎన్సిసి క్యాడెట్లు అక్కడ గల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ఆ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 4వ ఆదివారాన్ని ప్రపంచ నదుల దినోత్స వంగా ఐక్య రాజ్యసమితి 2005వ సంవత్సరం నుంచి నిర్వహి స్తుందని సకల ప్రాణికోటి మనుగడకు నాగరికతకు నదులు చిహ్నాల న్నారు. ప్రపంచంలో ప్రసిద్ధిచెందిన నాగరికతలన్నీ నదీలోయ పరిసరాలలోనే వెలిశాయన్నారు. నదులకు ఒక పవిత్రమైన స్థానం కలదన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలంటే దానికి కారణం పవిత్ర నది జలాలేనన్నారు. ఫ్యాక్టరీల యజమానులు వ్యర్థాలను నదులలోకి వదలి కలుషితం చేయరాదన్నారు. తాగు సాగునీటికి నదులే మూలాధారమని తెలిపారు. ప్రతి ఒక్కరూ నదిజలాలను కలుషితం చేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన దేశంలో గంగా, గోదావరి, బ్రహ్మపుత్ర, సింధూ, కావేరి,కృష్ణ,పెన్నా నర్మదా తపతి నదులు పేరెన్నిక గన్నవన్నారు. ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన నదులు నైలు ది మిసిసిపి తదితరాలన్నారు. ఇటువంటి ఎన్నో నదులపై ఆనకట్టలు నిర్మించి, సాగుకు తాగుకు విద్యుత్ శక్తి తయారీకి ఉపయోగిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి పిఐ సిబ్బంది ఈశ్వరావు,ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా "ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం..

విశాలాంధ్ర-మర్రిపాడు : ఎన్డిఏ కూటమి ప్రభుత్వం వందరోజుల్లో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది మిక్సిడ్ కాలనీ లోని ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. అనంతరం "ఇది మంచి ప్రభుత్వం "స్టిక్కర్‌లను ప్రతి ఇంటికి అతికించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడిందని, పూర్తి స్థాయి లో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కన్నెమరకల ప్రసాద్, తోడేటి నరేష్, చిన్నజనసేన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతికలో లాభసాటిగా వ్యవసాయం

విశాలాంధ్ర-విడవలూరు : ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో రైతులు వ్యవసాయం చేసే లాభసాధిగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య తెలిపారు మంగళవారం గొడవలు పొలంబడి పిలుస్తున్న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రైతు పొలాల్లో పచ్చిరొట్టి విత్తనాలు అవధాన్యాలు చదువుకుంటే భూమి సారవంతంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా పొలంబడి కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అందలం తెలుగుదేశం మండల కన్వీనర్ శంకుల శ్రీనివాసులు నాయకులు పాశం శ్రీహరి రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి సత్యం రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఎన్ ఎస్ ఎస్ (ఎన్ఎస్ఎస్) 55వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ప్రసంగిస్తూ జాతీయ సేవా పథకంలో చేరి, సమాజానికి తమ వంతు సహకారాన్ని అందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కోటపాటి నరేష్ రాజా, షేక్ షానాజ్ బేగం వ్యాసరచన పోటీలు, పాటల పోటీలు, క్విజ్ పోటీలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ పోటీలు నిర్వహించి వారికి ఎన్ఎస్ఎస్ తరఫున ప్రిన్సిపల్ బహుమతులు అందించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.

తిరుమల లడ్డును అప పవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి :బిజెపి నేతలు సత్యం, బ్రహ్మనందం

విశాలాంధ్ర-కావలి: తిరుమల లడ్డును అప పవిత్రం చేసి హిం దువుల మనోభావాలను దెబ్బతీసిన ఆ నాటి టీటీడీ చైర్మన్ లు ,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పై చర్యలు తీసుకోవాలని కావలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సి. వి. సి సత్యం , పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మనందం డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కళేబరాల ఆయిల్ ను మిక్స్ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులను గాయపరిచిన ఆనాటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు,టీటీడీ చైర్మన్లు ,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లపై విచారణ జరిపి విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లడ్డు ప్రసాదంలో తప్పు చేసిన వారిని శిక్షించకపోతే మరొకరు ఇలాంటి పనులకు శ్రీకారం చుడతారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్, ఉపాధ్యక్షులు సుందర శెట్టి సుజిత్ , సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ,యువనేత దేవలపల్లి రాకేష్ గుడిపల్లి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించండి

విశాలాంధ్ర- కావలి: కావలి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బిసి అడ్వకేట్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య కావలి డి.ఎస్.పి శ్రీధర్ ను కోరారు. కావలి డిఎస్పీగా శ్రీధర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకట రమణయ్య కావలిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఎన్నిక షేక్ అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేనున్నాను అంటూ ముందుకు వచ్చి నెల్లూరు జిల్లా అధ్యక్ష పదవిని చేతబట్టి పార్టీని అట్టడుగు స్థాయి నుండి ఘనమైన మెజార్టీతో ఎక్కువ స్థానాలు గెలిచే వరకు కష్టపడి తీసుకువెళ్లిన ఘనత అబ్దుల్ అజీజ్‌దే.. ఎన్నికల సమయంలో తన అవకాశాలను కూడా త్యాగం చేసి నెల్లూరు జిల్లాలో పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని సాధించిపెట్టిన మా అన్న అబ్దుల్ అజీజ్‌కి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ పదవి ఇచ్చి సత్కరించిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రఫీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

వైద్యరంగంలో ఫార్మాసిస్టులు కీలకం

- నేడు ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం

విశాలాంధ్ర - కొండాపురం : ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తి ఉంది. కోవిడ్- 19 అనంతరం ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒకరి ఆరోగ్య పరిరక్షణలో వ్యక్తి తర్వాత వైద్యులది ప్రధాన పాత్ర. వైద్యరంగంలో వైద్యుల తర్వాత అంతటి పాత్ర పోషించేది ఫార్మసిస్టులు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 25 ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా నెల్లూరు నారాయణ ఫార్మసీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థి చల్లా శారదా ప్రియ ఈ విధంగా తెలియజేస్తుంది . ఫార్మసిస్టులు ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడం అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. రోగికి వ్యాధి తీవ్రతను బట్టి మందును సిఫార్సు చేయడంలో ఫార్మసిస్టులది ప్రధాన పాత్ర. వైద్యుల వలె తెల్లనికోటు ధరించి కనిపించే ఫార్మసిస్టులు డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ కు సంబంధించిన మందులు ఇవ్వడం మాత్రమే వారి పని కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఫార్మసిస్టులు పాత్ర విస్తరించింది. కోవిడ్ సమయంలో ఫార్మసిస్టులు కృషి వెలకట్టలేనిది. భారత ఫార్మా రంగం తయారుచేసిన కోవిడ్ మందులు ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ ను అరికట్టడంలో ఎంతగానో ఉపయోగపడ్డాయి.